త్వరితగతిన కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జైల్లో నిందితులుగా ఉన్న వారి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాలులో అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కేసుల్లో నిందితులుగా జైల్లో గడుపుతున్న వారి కేసులు పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతం చేయాలన్నారు. ప్రతి అధికారి వ్యక్తిగత శ్రద్ధతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు జిల్లా జడ్జి శ్రీదేవి, భాస్కరరావు, ఫణికుమార్, జిల్లా న్యాయసేవాధి.కార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, అదనపు ఎస్‌పి జె.తిప్పేస్వామి, జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- రాష్ట్రవ్యాప్తంగా నేడు సామూహిక గృహ ప్రవేశాలు
- జిల్లాలో 26,970 ఇళ్లు ప్రారంభం
- జలుమూరులో ప్రారంభించనున్న మంత్రి ధర్మాన
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

జలుమూరు మండలం లింగాలవలస లేఅవుట్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన ఇళ్లు

ఎట్టకేలకు...

ఎట్టకేలకు సామూహిక గృహ ప్రవేశాలకు ముహూర్తం ఖరారైంది. ఐదో పర్యాయాల అనంతరం గృహ లబ్ధిదారులతో ప్రవేశాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 12వ తేదీన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం ప్రారంభం కానుంది. ఇందుకోసం గతంలో అనేకసార్లు తేదీలు ప్రకటించినా రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వచ్చాయి. కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోటలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. జిల్లాలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు జలుమూరు మండలం లింగాలవలస లేఅవుట్‌లోని గృహాలను ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు (ఎన్‌పిఐ) పథకంలో భాగంగా ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేసింది. వీటిని పలు దశల్లో చేపడుతూ 2024 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. వీటిలో తొలుత ఈనెల ఐదో తేదీన 26,970 మందితో గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్లు పూర్తయినట్లు లెక్కలు చెప్తున్నా, లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పన అంతమాత్రంగానే ఉంది. సొంత స్థలాల్లో నిర్మించుకుంటున్న ఇళ్లకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం కొంతవరకు బాగానే కల్పించినా, జగనన్న లేఅవుట్లలో మాత్రం తీవ్ర వెనుకబాటు కనిపిస్తోంది. జిల్లాకు నిర్దేశించిన 26,970 ఇళ్లకు గానూ ఇప్పటివరకు 24,773 ఇళ్లకు తాగునీరు అందించినట్లు అధికారులు చెప్తున్నారు. విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి 25,182 ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. నీటి సరఫరాకు సంబంధించి మూడు మండలాల్లో మాత్రమే పూర్తిస్థాయిలో తాగునీటి కనెక్షన్లు ఇచ్చారు. గృహ ప్రవేశాలకు సిద్ధమవుతున్న 26,970 ఇళ్లకు గానూ ఇంకా 1788 ఇళ్లకు విద్యుత్ సరఫరా అందించలేదు.

అరకొరగానే మౌలిక వసతులు

శ్రీకాకుళం అర్బన్ ప్రాంతంలో 875 ఇళ్లను ప్రారంభించాల్సి ఉండగా ఇప్పటివరకు 510 ఇళ్లకు మంచినీటి సౌకర్యం, 324 ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదు. సోంపేటలో 945 ఇళ్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తుండగా, వాటిలో 363 ఇళ్లకు తాగునీరు, 188 ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదు. ఇచ్ఛాపురం మండలంలో 632 ఇళ్లలో ప్రవేశాలు చేయించాలని నిర్ణయించగా 181 ఇళ్లకు తాగునీరు, 177 ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదు. జలుమూరులో 1104 ఇళ్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తుండగా వాటిలో 145 ఇళ్లకు తాగునీరు, 60 ఇళ్లకు విద్యుత్ సరఫరా సమకూర్చలేదు. ఇచ్ఛాపురం అర్బన్‌లో 962 ఇళ్లకు గానూ 125 ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు, 128 ఇళ్లకు విద్యుత్ సౌకర్యం అందించలేదు. పలాస-కాశీబుగ్గలో 795 ఇళ్లను ప్రవేశాలకు సిద్ధం చేస్తుండగా 209 గృహాలకు తాగునీరు, 24 ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు సమకూర్చలేదు. ఆమదాలవలస అర్బన్‌లో పరిస్థితి కొంత బాగానే ఉంది. 761 ఇళ్లలో ప్రవేశాలు చేయాలని నిర్ణయించగా ఎనిమిది ఇళ్లకు మంచినీరు, పది ఇళ్లకు కరెంట్ సరఫరా చేయలేదు.

ఐదు పర్యాయాల అనంతరం...

సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం ఇప్పటివరకు ఐదు పర్యాయాలు వాయిదా పడ్డాయి. 2022లో విజయదశమి రోజున నిర్వహిస్తామని ప్రభుత్వం తొలుత ప్రకటించింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజైన డిసెంబర్ 21న చేపడతామని నిర్ణయించింది. గృహ నిర్మాణాల లక్ష్యం కనీసం సగం కూడా పూర్తి కాకపోవడంతో వాయిదా వేసింది. ఈ ఏడాది మార్చి 22న ఉగాది సందర్భంగా అందరితో గృహ ప్రవేశాలు చేయిస్తామని తెలిపింది. ఆగస్టు 30న ప్రారంభించేందుకు తేదీ ఇచ్చింది. ఈ నెల ఐదో తేదీన ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లడంతో ఆ తేదీ వాయిదా పడింది.

లేఅవుట్ వద్ద ఏర్పాటు చేసిన ఆర్చ్

సర్వాంగ సుందరంగా...

సామూహిక గృహ ప్రవేశాలను ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. లింగాలవలస లేఅవుట్‌లో ప్రారంభించనున్న 76 ఇళ్లతో పాటు లేఅవుట్‌తో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. గృహాలకు విద్యుత్, మంచినీటి సౌకర్యం అందేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇళ్లకు నీలం రంగు, అంతర్గత రహదారులు, వాటికి ఇరువైపులా మొక్కలు, స్వాగత తోరణాలు ఏర్పాట్లు చేశారు. ఇళ్లకు మామిడి తోరణాలు, అరటి బోదెలు కట్టారు. జలుమూరు మండలం లింగాలవలసలో గృహ ప్రవేశాల ప్రారంభోత్సవాల సందర్భంగా సభ ఏర్పాటు చేస్తున్నారు. రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో పాటు అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారు.

ప్రదర్శనగా వెళ్తున్న విఒఎలు

విఒఎల కలెక్టరేట్ ముట్టడి

- అడ్డుకున్న పోలీసులు
- 250 మంది అరెస్టు, విడుదల

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మూడేళ్ల వరకే ఉద్యోగం ఉండేలా విడుదల చేసిన కాలపరిమితి సర్క్యులర్ 64ను వెంటనే రద్దు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వెలుగు విఒఎలు చేపట్టిన 36 గంటల ధర్నా రెండో రోజు బుధవారం కొనసాగింది. మొక్కవోని దీక్షతో రాత్రి, పగలు తేడా లేకుండా ధర్నా శిబిరం వద్ద విఒఎలు నిరసన తెలిపారు. జ్యోతిరావు పూలే పార్కు వద్ద చేపట్టిన ధర్నా శిబిరం నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శనగా వెళ్లి కలెక్టరేట్ ముట్టడికి యత్నించారు. కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన సిఐటియు నాయకులు, విఒఎలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య తోపులాట చోటుచేసుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విఒఎల సంఘ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.మహాలక్ష్మి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ప్రభావతి, జి.అసిరినాయుడు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణతో పాటు 250 మందిని అరెస్టు చేసి ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం

తొలుత ధర్నా శిబిరం వద్ద విఒఎలను ఉద్దేశించి సంఘ నాయకులు మాట్లాడుతూ విఒఎల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెలుగు సంస్థలో పనిచేస్తున్న విఒఎల మెడపై కత్తిలా మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్‌ను తీసుకొచ్చిందని, దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విఒఎలను ఉద్యోగ భద్రత కల్పించి, సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. అధికార యంత్రాంగం, అధికార పార్టీ ప్రజాప్రతినిధుల ద్వారా ఎన్ని ఆటంకాలు కల్పించినా విఒఎలు వాటిని ఎదురొడ్డి ఆందోళన కొనసాగించారని కొనియాడారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం విఒఎలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విఒఎల ఉపాధికి నష్టదాయకమైన గ్రామ సమాఖ్యల విలీనాన్ని ఆపాలన్నారు. సంఘాలను విడగొట్టడం కలపడం వంటి చర్యలు సెర్ప్ అధికారులు చేయడం సరికాదన్నారు. దీనివల్ల వేలాది మంది విఒఎలు ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. ఎక్కువ సంఘాలున్న విఒఎల నుంచి తక్కువ సంఘాలున్న విఒఎలకు సర్దుబాటు చేయాలని, రాజకీయ జోక్యం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. విఒఎల సమస్యలను పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో విఒఎల సంఘ నాయకులు జి.భవాని, డి.జోగారావు, కె.సీతమ్మ, ఎస్.లక్ష్మి, పి.రమాదేవి, జి.ఎర్రయ్య, సిహెచ్.స్వాతి, పి.లక్ష్మి, ఎన్.రాజేశ్వరి, యు.భవానీ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

పోర్టు పనులతో వేల ఎకరాల పంట ముంపు

'జగనన్నకు చెబుదాం'కు 62 వినతులు

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కోత మధుసూదనరావు

నౌపడ: మూలపేట పోర్టుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రాజపురం రోడ్డు దగ్గర కంకర వేయడం వల్ల వేలాది ఎకరాల వరి పంట ముంపునకు గురైందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కోత మధుసూదనరావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి పలు సమస్యలపై 62 వినతులు వచ్చాయి. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ వినతులను స్వీకరించారు. పోర్టు రహదారి మరమ్మతులతో కొత్తగా గ్రావెల్ వేసి ఎత్తు చేస్తున్నందున వేలాది ఎకరాలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. రావివలస రోడ్డుకు మరమ్మతులు చేయాలని, సంతబొమ్మాళి నుంచి హనుమంతునాయుడు పేట వరకు జంగిల్ క్లియరెన్స్ చేయాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కూరగాయల రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతులకు మూడేళ్ల నుంచి రావాల్సిన రాయితీలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. 11 ఎల్ కోటపాడు వంశధార సైఫన్ మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ చలమయ్య, ఎంపిడిఒ ప్రేమలీల, ఎంపిపి రాజేశ్వరి, జెడ్‌పిటిసి వసంతరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పరిశీలన

ప్రజాశక్తి - గార, నౌపడ

కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ అనుబంధ సంస్థ కేరళ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ పరిశీలకులు ఈశ్వరన్ నంబూద్రి బృందం గార మండలం శ్రీకూర్మం, సంతబొమ్మాళి మండలంలోని సంతబొమ్మాళి పంచాయతీలు బుధవారం పరిశీలించింది. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ పనితీరు, మౌలిక సదుపాయాలు, పరిపాలన, వసతులు, నిధుల సమీకరణను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ, అందిస్తున్న సేవలను పరిశీలించారు. చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహిస్తున్న వ్యర్థాల నిర్వహణ తడి, పొడి చెత్త సేకరణ, వర్మీ కంపోస్టు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ బృందం ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ సర్టిఫికేషన్ గుర్తింపునకు సిఫార్సు చేయనుంది. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా కోఆర్డినేటర్ వెంకటరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి గోపిబాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.సంజీవ రమణయ్య, శ్రీకూర్మం, సంతబొమ్మాళి పంచాయతీ సర్పంచ్‌లు గోరు అనిత, కళింగపట్నం లక్ష్మీఅప్పారావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

శ్రీకాంత్‌ను కలిసిన శిరీష

టిడిపిలోకి ఆహ్వానం

ప్రజాశక్తి - పలాస

పలాస నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. రాష్ట్ర పశుసంవర్థకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు పావులు కదుపుతుంటే మరోవైపు ప్రతిపక్ష నాయకురాలు అదేస్థాయిలో పావులు కదుపుతుండడంతో రానున్న ఎన్నికల్లో రసవత్తరంతో ఎన్నికలు జరుగుతాయనే వాతావరణం కనిపిస్తోంది. ఇటీవల పలాస మండలం చినంచలకు చెందిన స్వతంత్ర ఎంపిటిసి బమ్మిడి దుర్యోధన, మున్సిపాల్టీలో కొంతమంది నాయకుల ఇళ్లకు రాష్ట్ర పశుసంవర్థకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వెళ్లి మంతనాలు చేసి వైసిపి కండువా వేశారు. తాజాగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సోదరుడు, వైసిపి సీనియర్ నాయకులు, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ ఇంటికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష వెళ్లి టిడిపిలోకి రావాలని ఆహ్వానించారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

స్వీట్ తినిపించి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న శిరీష

నష్టపరిహారం పెంపు

పోర్టు రోడ్డు నిర్మాణానికి రైతులు సుముఖత

టెక్కలి: మూలపేట అదానీ పోర్టు నిర్మాణంలో భాగంగా జాతీయ రహదారి నుంచి మూలపేట పోర్టు వరకు రోడ్డు నిర్మాణానికి ఎట్టకేలకు రైతులు అంగీకారం తెలిపారు. రోడ్డు నిర్మాణం దృష్ట్యా పంట పొలాలు నష్టపోయిన రైతులకు ఇచ్చే పరిహారం చెల్లింపు క్రమంలో ఏర్పడిన వివాదం సమస్య బుధవారంతో ముగిసింది. ఈమేరకు మండలంలోని బన్నువాడ, మోదుగువలస, వేములాడకు చెందిన రైతులు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో చేసిన చర్చలు ఫలించాయి. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశాల మేరకు టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పరిహారం పెంపునకు అంగీకరించడంతో రైతులు సుముఖత వ్యక్తం చేశారు. బన్నువాడకు చెందిన రైతులకు ఎకరానికి రూ.35 లక్షలు, మోదుగువలసకు చెందిన రైతులకు ఎకరాకు రూ.36 లక్షలు, వేములాడ రైతులకు ఎకరాకు రూ.34 లక్షలు చొప్పున నష్టపరిహారంగా చెల్లిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్న దృష్ట్యా పంట కోతల తర్వాత తమ భూములు అప్పగిస్తామని రైతులు ప్రతిపాదన చేశారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం దృష్ట్యా తరలించే మట్టి తమ గ్రామాల్లో ఉన్న చెరువుల్లో మట్టిని తీసి లోతు చేయాలని రైతుల విజ్ఞప్తిని రెవెన్యూ అధికారులు అంగీకరించారు. సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, తహశీల్దార్ కె.ప్రవల్లిక ప్రియ, రైతుల తరుపున ఎస్.మన్మథరావు, మోదుగువలస గణపతిరావు, వట్టికూళ్ల తిరుమలరావు, మోదుగువలస కూర్మారావు, పి.వసంతరావు పాల్గొన్నారు.

16 నుంచి ఎన్నికల సామగ్రి పరిశీలన

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఒ గణపతిరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఈనెల 16 నుంచి నవంబరు పదో తేదీ వరకు జిల్లాకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని పరిశీలించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు తెలిపారు. ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల వినతులు, ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌ఒ ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎన్నికల సామగ్రి మొదటి దశ పరిశీలన, ఇంటింటి ఓటర్ల సర్వే తదితర అంశాలపై ఆయన మాట్లాడారు. ఇంటింటి సర్వేని క్రాస్ వెరిఫికేషన్ చేయాలన్నారు. ఎన్నికల కోసం జిల్లాకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్స్ వచ్చాయని తెలిపారు. ఇవిఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) ఈనెల 16 నుంచి చేపట్టనున్నామని చెప్పారు. ఇందుకు గాను ఆయా పార్టీల జిల్లా అధ్యక్షులు లేఖ ద్వారా ధ్రువీకరించిన వారిని మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రౌతు శంకరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు, బిజెపి నాయకులు ఇప్పిలి సీతారాజు, బిఎస్‌పి నాయకులు ఎల్.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

వ్య.కా.స జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సింహాచలం

నిరసన తెలుపుతున్న వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన నగరంలోని అంబేద్కర్ కూడలిలో బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాల కృషితో యుపిఎ హయాంలో ఉపాధి హామీ చట్టం ప్రారంభమైందని గుర్తుచేశారు. ఈ చట్టం గ్రామీణ ప్రాంత కూలీలు, వ్యవసాయ కార్మికులకు ఆసరాగా ఉంటోందన్నారు. ఉపాధి హామీతోనే జిల్లాలో వలసలు కొంత తగ్గుముఖం పట్టాయన్నారు. పేదరికం, వలసల నివారణ, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తులు సమకూర్చడం వంటి ఉన్నత లక్ష్యాలు అమల్లోకి వచ్చాయన్నారు. వంద రోజుల పని దినాలు రూ.వంద కూలితో ప్రారంభమైన ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కార్మిక సంఘ పోరాటాల ఫలితంగా రూ.257కి పెరిగినట్లు తెలిపారు. ఈ చట్టం అమలు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతోందన్నారు. ఇటువంటి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధుల కోత పెడుతోందని విమర్శించారు. ఉపాధి హామీని ప్రజలే రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఈశ్వరమ్మ, ఎల్.వెంకటరావు, పొందూరు భవానీ, రాకోటి చిఅన్నారావు, తిర్లంగి రామారావు, కె.అప్పారావు, పి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ శ్రీకాకుళం
ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, శ్రీకాకుళం.
OS 303/2022.

Between:
అంబటి అమ్ములు --వాది
-పిటీషనర్స్
And:
అల్లు ఆదినారాయణ వగైరాలు --ప్రతివాదులు

To,
D-4 పోదిలాపు అచ్యుతరావు, తండ్రి రాములు, 28సం॥, వ్యవసాయం, తండేంవలస గ్రామం, శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది దావా షెడ్యూలు ఆస్తిలో తన వాటా నిమిత్తం దాఖలు చేసియున్నది. సదురు దావా **తేదీ 18-10-2023** మీ హాజరు నిమిత్తం వాయిదా అయియున్నది. ఆ దినం మీరు పైకోర్టులో **ఉ॥ 10.30 గం॥ లకు** స్వయంగా గాని మీ తరుపు అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీకు గల అక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమంద కేసు విచారించి తీర్మానించడమగును.

// కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం. //

పంచిరెడ్డి ఈశ్వరరావు
వాది తరపు న్యాయవాది,
ఫోన్: 9949502216.

బాల్య వివాహాలను రూపుమాపాలి

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

మాట్లాడుతున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రజల్లో మరింత అవగాహన అవసరమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని బాపూజీ కళామందిర్‌లో బాల్య వివాహాలు నిషేధ చట్టం-2006, జిఒ నంబరు 31పై మునిసిపల్ అధికారులు, వార్డు సచివాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ కార్యదర్శులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులకు అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడానికి కమిషన్ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివాహ ఆహ్వాన పత్రిక అందినపుడు వధువు వయసు 18 ఏళ్లు పూర్తయిందా, వరుడు వయసు 21 ఏళ్లు ఉందా, లేదా అన్న సమాచారం తెలుసుకోవాలన్నారు. లేకుంటే బాల్య వివాహానికి హాజరైన వారంతా నిందితులుగానే పరిగణించబడతారని తెలిపారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను సమాజం గ్రహించాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలన బాధ్యత వార్డు సచివాలయాల కార్యదర్శులపై ఉందన్నారు. ప్రతి బాల్య వివాహానికి పోలీసు శాఖ ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బాల్య వివాహాలపై ముందస్తు సమాచారం ఉండీ, వివాహ నిలుపుదలలో నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలపై ఆధారాలతో apscpcr2018@gmail.comకి సమాచారం అందిస్తే చట్ట ప్రకారం కమిషన్ చర్యలు చేపడుతుందని చెప్పారు. అనంతరం కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ రూపొందించిన బాల్య వివాహాల నిర్మూలన పుస్తకాలను ఆవిష్కరించారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ యు.శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, ఎఎస్‌పి జె.తిప్పేస్వామి, డిఇఒ వెంకటేశ్వరరావు, జిల్లా బాలల సంరక్షణాధికారి వెంకటరమణ, ఆర్ఐఒ దుర్గాప్రసాద్, మెప్మా పీడీ కిరణ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం

పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచడానికి అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. టీకా కార్యక్రమంపై జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో సమీక్షించారు. బిడ్డ పుట్టింది మొదలు పదేళ్ల వయసు వరకు క్రమపద్ధతిలో టీకాలు వేయించాలన్నారు. ప్రజల్లో టీకా కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలకు వేస్తున్న వ్యాక్సిన్లను జిల్లా అదనపు వైద్యారోగ్యశాఖ అధికారి అనురాధ వివరించారు. సమావేశంలో జిల్లా బాలల సంరక్షణాధికారి వెంకటరమణ, వైద్యాధికారులు సి.పి శ్రీదేవి, సుజాత, జి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

కిడ్నీ ఆస్పత్రి నిర్మాణ పనులు వేగవంతం

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గలో రూ.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 200 పడకల ఆస్పత్రి, కిడ్నీ పరిశోధన కేంద్రం భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. ఈ మేరకు కిడ్నీ ఆస్పత్రి నిర్మాణ పనలను బుధవారం పరిశీలించారు. కిడ్నీ ఆస్పత్రి పనులు ఎంత వరకు వచ్చాయి, ఎంత శాతం పనులు జరిగాయి, ఇంకా ఎంత శాతం పనులు చేయాల్సి ఉంది, పెండింగ్ పనులు ఎప్పటిలో పూర్తి చేశారు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో కిడ్నీ ఆస్పత్రి ప్రారంభానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. ఆస్పత్రికి వెళ్లేందుకు తారు రోడ్డు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్‌కు ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రిలో వైద్య పరికరాలు, విద్యుత్, ప్లంబర్ పనులను త్వరలో పూర్తి చేయాలని కాంట్రాక్టులకు సూచించారు. ఆస్పత్రి వద్ద పూర్తి స్థాయిలో తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. ఆయనతో పాటు తహశీల్దార్ ఎల్.మధుసూదనరావు, వివిధ శాఖాధికారులు ఉన్నారు.

చీపుర్ల తయారీని పరిశీలిస్తున్న పీడీ విద్యాసాగర్

స్వయం సహాయక సభ్యులకు చేయూత

ప్రజాశక్తి- నౌపడ

స్వయం సహాయక సంఘ సభ్యులకు చేయూతనందించి మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా పయనింపజేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డి.విద్యాసాగర్ అన్నారు. నౌపడ పంచాయతీ సీతానగరంలోని స్వయం సహాయక సంఘాలు సభ్యులు తయారు చేస్తున్న కొండ చీపురులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన పెట్టుబడిని ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామ సంఘం ద్వారా అందించేందుకు వైఎస్ఆర్ క్రాంతి పథం సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించినట్లయితే మరిన్ని రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. వైఎస్ఆర్ ఆసరా, చేయూత, పిఎం ఎఫ్ఎంఇ, పిఎం ఇజిపి, సీడ్ కాపిటల్ పథకాల ద్వారా ఆర్థికంగా సహాయపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టెక్కలి ఏరియా కో-ఆర్డినేటర్ ఎస్.శ్రీరాములు. సంతబొమ్మాళి ఎపిఎం టి.సూర్యనారాయణ, సిసి ధనలక్ష్మి, విఒఎ టి.సుధారాణి, ఎంపిటిసి సుధాకర్ పాల్గొన్నారు.

పేదలకు వరం 'ఆరోగ్య సురక్ష'

శ్రీకాకుళం అర్బన్ : పరిశీలిస్తున్న మంత్రి ప్రసాదరావు

పోలాకి : ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

శ్రీకాకుళం అర్బన్ : ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత నిస్తోందని రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. మండలం కిష్టప్పపేట గ్రామంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొని రోగులను పరామర్శించారు. ప్రజలకు అందుతున్న సేవలను ఆయన పరిశీలించారు. ఒక్కో వైద్య శిబిరానికి పెద్ద మొత్తంలో నిధులు, మందులు ఇచ్చి ఇంటి వద్దకే వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతోందని, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా నేరుగా గ్రామాల్లోనే వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబటి నిర్మల, వైసిపి నాయకులు అంబటి శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి రుప్పా దివ్య, రూరల్ మండలం అధ్యక్షులు చిట్టి జనార్ధనరావు, బాన్న నర్సింగరావు, గుండ హరీష్, గంగు నరేంద్ర, బాన్న జగన్నాధం, బగ్గు అప్పారావు, ఉటపల్లి కష్ణ, హటకేశం, బబ్బాది చంద్రమౌళి, గొండు కృష్ణ పాల్గొన్నారు.

పోలాకి : ప్రతి పేదింటికీ ప్రభుత్వ వైద్యాన్ని దగ్గర చేసి ఇంటి వద్దకే డాక్టర్లను రప్పించి ఉచితంగా వైద్యాన్ని, పరీక్షలను, మందులను అందిస్తున్న పేదింటి పెద్ద కొడుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని కుసుమపోలవలస గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్నారు. ముందుగా రూ.1.60 కోట్లతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణ చేపడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే మన జగనన్న ప్రభుత్వ సంకల్పమన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కణతి కృష్ణారావు సర్పంచ్ తఱ్ఱ లక్ష్మీనారాయణ, వైసిపి నాయకులు కణితి సత్తిబాబు, ఆర్.త్రినాథరావు, రావాడ అప్పన్నరాజు, వెంకటరావు పాల్గొన్నారు.

లావేరు: ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సేవలు అందించిడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు బుధవారం పెదరావుపల్లి పంచాయతీ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది గ్రామాల్లోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రతిఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, జెడ్‌నపిటిసి మీసాల సీతంనాయుడు, ఎంపిడిఒ కుప్పలి సురేష్ కుమార్, మాజీ ఎంపిపి డి. రాజనాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి మీసాల శ్రీనువాసరావు, ఎంపిటిసి బొడ్డ రవిబాబు, ఇఒపిఆర్‌డి విశ్వేశ్వరరావు, నాయకులు అరంగి రమణబాబు ఉన్నారు.

రణస్థలం: మండలం పైడిభీమవరంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండలం ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జడ్‌పిటిసి టొంపల సీతారాం, లంకలపల్లి ప్రసాద్, మండల జెసిఎస్ ఇన్‌ఛార్జి చిల్ల వెంకటరెడ్డి, ఎంపిడిఒ రమణమూర్తి, ఎఒ ధనుంజయరావు, పంచాయతీ అధికారి ప్రభాకరరావు, వైద్యులు కృష్ణచైతన్య, రజని, రణస్థలం మండలం వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ సచివాలయం కన్వీనర్లు, గహ సారథులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పొందూరు: మండలం రాపాక గ్రామంలో కింతలి పిహెచ్‌సి ఆధ్వర్యాన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని 331 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, సర్పంచ్ ప్రతినిధి కొంచాడ గిరిబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, వైస్ ఎంపిపి ప్రతినిధి వండాన వెంకటరావు, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, ఇఒపిఆర్‌డి సింహాచలం, ఎంపిటిసి-2 ప్రతినిధి కోట నాగరాజు, వైద్యాధికారులు ఎస్.మల్లీశ్వరమ్మ, శివశంకర్, జి.రమేష్‌నాయుడు, సిహెచ్ఒ వాణికుమారి, ఎంఎల్‌హెచ్‌పి జ్యోత్స్న, సూపర్‌వైజర్ మణిప్రసాద్, లావణ్య, ఎఎన్ఎంలు వనజాక్షి, ఉదయ్‌లక్ష్మి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జి.సిగాడం: మండలంలో వాంద్రంగి గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కిరణ్ కుమార్ హాజరయ్యారు. సర్పంచ్ సాకేటి నాగరాజు, ఎంపిటిసి ప్రతినిధి బూరాడ వెంకట రమణ, వైద్యులు వర్ష రూప, దివ్యాక్షి రాజ్‌పుట్, మెడికల్ క్యాంపు స్పెషల్ ఆఫీసర్ కె.రవిప్రసాద్, తహశీల్దార్ పి.వేణుగోపాలరావు, ఎంపిడిఒ కె. నిశ్చల, మండల పంచాయతీ అధికారి ఎస్.శ్రీనువాసరావు, పిహెచ్‌సి వైద్యాధికారి హరితశ్రీ, ప్రతిష్ట శర్మ, పంచాయతీ కార్యదర్శి వడగ గౌరీ శంకరరావు, విఆర్ఒ రమణ, సచివాలయ కన్వీనర్‌లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, సిహెచ్ఒ శివప్రసాద్, భాస్కరరావు, కార్యకర్తలు, ఎఎన్ఎంలు, పిహెచ్‌సి సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

బూర్జ: కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందుతుందని ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రకాష్ అన్నారు. బుధవారం మామిడి వలస పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ శిబిరంలో జెడ్‌పిటిసి రామారావు, టిట్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, ఎంపిపి ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, మామిడివలస ఎంపిటిసి గుమ్మడి రాంబాబు, వైస్ ఎంపిపి కరణం కృష్ణంనాయుడు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రత్నం, ఆప్తాలమిక్ పిఎమ్ఒ ప్రసాదరావు, వైద్యులు ఎం. కావ్యశ్రీ, బి. ప్రియదర్శిని, బూర్జ పిహెచ్‌సి వైద్యులు రాజశేఖర్, మీనాక్షి, పావని, ఎంపిడిఒ రవీంద్రబాబు, ఇఒపిఆర్‌డి విజయలక్ష్మి, సర్పంచ్‌లు కొబాగాన రామకృష్ణ, గోవిందరావు, వైసిపి నాయకులు బోడ్డేపల్లి నాగరాజు, సాకెటి శ్రీనివాసరావు, జగన్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వ్యవసాయ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాలిన శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గరుడభద్ర సచివాలయం వద్ద నిర్వహించిన ఆరోగ్య సురక్షలో పాల్గొని మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉప్పర్పెల్లి ఉదయ్‌కుమార్, సర్పంచ్‌లు గూడ గిరిజ ఈశ్వరరావు, పిట్ట గీతారాణి, ఎంపిడిఒ సిహెచ్.ఈశ్వరమ్మ, ఇఒపిఆర్‌డి డి.తిరుమలరావు, ఐసిడిఎస్ పిఒ శర్వాణి, సూపర్‌వైజర్ లత, వైద్యులు విజయ్‌కుమార్ రెడ్డి, దువ్వాడ దివ్య పాల్గొన్నారు. అలాగే గరుడభద్రలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పలాస ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి శార్వాణి పరిశీలించారు. పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను ప్రతిఒక్కరూ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి ఉప్పరపెల్లి ఉదయ్‌కుమార్, సర్పంచ్‌లు గూడ గిరిజ, ప్రతినిధి ఈశ్వరరావు పాల్గొన్నారు.

పలాస : మండలంలోని కేదారిపురంలో ఆరోగ్య సురక్షలో 307 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నేత్రాలకు సంబంధించి 70 మంది, స్త్రీ వ్యాధులకు సంబంధించి 15, గుండె సంబంధించి 13, చర్మవ్యాధులు సంబంధించి 4, రెఫరెన్స్ 8 మంది ఉన్నట్లు గుర్తించామని రెంటికోట వైద్యాధికారి సునీల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు, డిటి లక్ష్మీనారాయణ, పంచాయతీ విస్తరణ అధికారి మెట్ట వైకుంఠరావు, జెమ్స్, రిమ్స్ ఆస్పత్రి వైద్యులు ముల్లంగి సుజయ్‌జాయిస్, అంజలి, కామేశ్వరరావు, రామారావు, చిన్నారావు, గోపాలరావు, లక్ష్మీకాంతం, లీల సత్యవతి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : అరోగ్య సురక్ష వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి కోరారు. 4,23,16,17,18,19,20,21,22 వార్డులకు మున్సిపల్ బాలికల హైస్కూల్ ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కమిషనర్ రమేష్, వైస్ చైర్‌పర్సన్ భారతీ దివ్య, టౌన్ ప్రెసిడెంట్ ప్రకాష్‌పట్నాయక్, కౌన్సిలర్లు ప్రేమ్‌కుమార్, బచ్చు జగన్, నీలాపు లక్ష్మి, తాడి ఆదిరెడ్డి, జగన్నాయకులు, టెంకా లక్ష్మి, కో-ఆప్షన్ మెంబెర్ సయ్యద్ సుల్తానా, కౌన్సిలర్ ప్రతినిధి నీలాపు ఢిల్లీ, మెప్మా సిఎంఎం జనకిరావు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: మేజర్ పంచాయతీ టెక్కలి-3 సచివాలయంలో సర్పంచ్ గొండెలి సుజాత ఆధ్వర్యాన ఆరోగ్య సురక్షను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చింతాడ లక్ష్మీబాయి, ఎంపిటిసి పీత హేమలత, ఇఒపిఆర్‌డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్తూరు : మండలంలోని కర్లెమ్మలో ఎంపిపి సవర సావిత్రి ఆధ్వర్యాన నిర్వహించిన ఆరోగ్య సురక్ష ఇర్వహించారు. ఈ సంధ్భంగా వివిధ రకాలైన ఆరోగ్య పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించారు. అలాగే అంగన్వాడీ కార్యకర్త ఆధ్వర్యాన పౌష్టికాహారాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.పావని, సర్పంచ్‌లు ఎల్.భగవాన్‌దాస్ నాయుడు, పి.అప్పారావు, సూపర్‌వైజర్ లింగాల శాంతికుమారి పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పథకం పేదలకు వరమని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. మండలంలోని కోటబొమ్మాళి గ్రామ సచివాలయ పరిధిలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారులు డి.నీరజ, మనీష, ప్రీతి, జోత్న, సురేష్, నితీష్‌కుమార్‌లు 391 మంది పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైసిపి నాయకుడు సంపతిరావు రాఘవరావు ఆరోగ్య సురక్షణు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, డిటి ఆర్.మధు, ఇఒపిఆర్‌డి బొడ్డేపల్లి రామారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వైఎస్ ఎంపిపి బోయిన నాగేశ్వరరావు, కార్యదర్శి చింతాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లావేరు : స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

ఇచ్ఛాపురం : మందులను పంపిణీ చేస్తున్న రాజ్యలక్ష్మి

పొందూరు : మందులను పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు

వజ్రపుకొత్తూరు : పౌష్టికాహారాన్ని అందజేస్తున్న శ్రీనివాసరావు

ఎన్నికల్లో చురుకైన పాత్ర పోషించాలి

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

మాట్లాడుతున్న గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే చురుకైన పాత్ర పోషించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష టిడిపి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. పలాస టిడిపి కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యర్థ వైసిపి ఇప్పటి నుంచే అక్రమాలకు తెరలేపిందని, దీనిపై ప్రతి కార్యకర్తా అడ్డుకోవాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలకు సమస్యలు సృష్టించి ఓట్లు తీసివేసే పని పెట్టుకున్నారని, బూత్ లెవెల్ ఇన్‌ఛార్జీలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు ఓటర్ జాబితా పరీక్షించాలని కోరారు. నాలుగేళ్లుగా వైసిపి నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని, వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఐకమత్యంగా కలిసి పనిచేస్తూ గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి విఠల్, పలాస మండల అధ్యక్షుడు లక్ష్మణ కుమార్, ప్రధాన కార్యదర్శి సంతోష్, తమ్మినేని గంగారాం, కద్దాల నాగేశ్వరరావు, హోరియా మోహనరావు, డల్లి ప్రసాద్, కూర్మారావు, కుమార్ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

టెక్కలి : మండలంలోని తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కీర్తన, టోనీప్రియ, మహేష్, భుమిక, సునిత, ప్రవల్లిక, శ్రీనివాసరావులను ప్రధానమంత్రి మోడీ ప్రశంసాపత్రాలు పంపి అభినందింఆచరని ప్రధానోపాధ్యాయులు అంగూరు ధర్మారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. పరీక్ష పే చర్చ అనే కార్యక్రమంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొరని తెలిపారు. పరీక్షల్లో భయం పోగొట్టాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పరీక్షలో తమ విద్యార్థులు పాల్గొని ప్రధాని నుంచి ప్రశంసాపత్రాలు అందుకోవడంపై అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డేపల్లి విద్యావతి, రామముని రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి హుండీ ఆదాయం రూ.3.51 లక్షలు

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలోని ఆరు హుండీల 62 రోజుల ఆదాయాన్ని బుధవారం లెక్కించామని, రూ.3.51.520 ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. శ్రీకాకుళం దేవాదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ జి.వి.బి.ఎస్.రవికుమార్ ఆధ్వర్యాన ఈ హుండీల లెక్కింపు నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయిన మాధవి, కమిటీ సభ్యులు, దుంపల వెంకటేశం, దేవాదాయ సిబ్బంది, ఆలయ అర్చకులు కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, కమ్మకట్టు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో పనులు ప్రారంభం

ఇళ్ల నిర్మాణ పనులు చేస్తున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పట్టణంలోని రత్తకన్న జగనన్న ఇళ్ల కాలనీలో బుధవారం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు కాలనీలో కదలిక మొదలయ్యాయి. ఇటీవల ఇచ్ఛాపురం మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు కాలనీ లబ్ధిదారులు వినతిపత్రాలు అందజేశారు. ప్రభుత్వం తమకు కేటాయించిన జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాల కేటాయించారని, జియో ట్యాగ్ కూడా చేశారని, స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించామని అన్నారు. ఈ సమయంలో ఈ స్థలం తమదని, నిర్మాణాలు చేయడానికి వీలులేదని అడ్డు చెప్పడం ఘర్షణ వాతావరణం నెలకుందని లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ స్పందించి వారం రోజుల్లో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అడ్డు తగిలిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరించడంతో 15 మంది వరకూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. మిగిలిన వారూ వారం పది రోజుల్లో ప్రారంభిస్తారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

శాసనసభ స్పీకర్ సీతారాం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- పొందూరు

నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం మండలం అచ్చిపోలవలస గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాపాక-కింతలి రహదారి నుండి అచ్చిపోలివలస గ్రామానికి సుమారు రూ.1.60 కోట్లతో నిర్మించిన బిటి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. అలాగే సుమారు రూ.51 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఏర్పాటుచేసిన ఇంటింటికి మంచినీటి కొళాయిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సిఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, వైస్ ఎంపిపి వండాన వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునీల్, నాయకులు గురుగుబెల్లి శేఖర్, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ రజని

అర్హులందరికీ 'ఉపాధి'

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

అర్హులందరికీ పని కల్పించాలని సర్పంచ్ నడుకుదిటి రజని అన్నారు. మండలం బంటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం 2024-25 ఆర్థిక సంవత్సరం పనుల గుర్తింపు, ప్రణాళికపై బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క వేతనదారునికి పనులు కల్పించాలన్నారు. అలాగే పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సంజీవరావు, పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్ ఉన్నారు.

జల జీవన్ మిషన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని కంట్లాం గ్రామ పంచాయతీ పరిధిలో లచ్చయ్యపేట గ్రామంలో జలజీవన్ మిషన్ పనులను బుధవారం ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ఈ పరిశీలనలో జెడ్‌పిటిసి రామారావు, డైరెక్టర్ గోవిందరావు, ఎంపిపి ప్రతినిధి నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి కృష్ణం నాయుడు, ఎంపిటిసి గుమ్మడి రాంబాబు, కంట్లాం సర్పంచ్ వైపిసి నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, కొంచాడ రాము, మామిడి రాంబాబు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

డ్వామా పీడీ చిట్టిరాజు

మునగ పంటను పరిశీలిస్తున్న పీడీ చిట్టిరాజు

కోటబొమ్మాళి: 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళిక ప్రక్రియను సిబ్బంది బాధ్యతగా చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.వి.చిట్టిరాజు ఆదేశించారు. మండలంలోని ఎత్తురాళ్లపాడులో ఉపాధి హామీ ద్వారా సాగుచేసిన మునగ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని అన్ని తరగతుల వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని పనులను గుర్తించాలన్నారు. గ్రామ సభ నిర్వహించే సమయంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, రైతులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పళ్ల తోటల పెంపకం, ప్రభుత్వ స్థలాల్లో మొక్కల పెంపకం పనులకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని పంట కాలువల పనులను శతశాతం చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పని కోరిన వారందరికీ ఉపాధి చూపించే విధంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అందుకు అవసరమైన అంచనాలను రూపొందించి అనుమతులు తీసుకోవాలన్నారు. జాబ్‌కార్డుదారులకు వంద రోజుల పని కల్పించాలన్నారు. రోజుకు రూ.260 కూలి వచ్చేలా మస్తర్లు వేయాలన్నారు. రోజుకు కనీసం 5 గంటలు పనిచేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది జి.హరిప్రసాద్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ గిరిబాబు

పారిశుధ్య మెరుగుకు చర్యలు

పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం మెరుగు పరచాలని, పారిశుధ్యం పై ఫిర్యాదులు వస్తే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధికారులకు హెచ్చరించారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ పారిశుధ్యం పనులపై బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ కూడా చెత్తా చెదారం నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలన్నారు వీధుల్లో చెత్త వేసేందుకు చెత్త కుండీలు ఏర్పాటు చేయాలన్నారు. రోజూ చెత్త కుండీలో ఉన్న చెత్తను శుభ్రం చేసి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పారిశుధ్యం నిర్వహణపై పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, ఎఇఇ అవినాష్, కౌన్సిలర్ పప్పల ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్, శానిటేషన్ సూపర్‌వైజరు, సెక్రటరీలు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై అణచివేత ధోరణిని విడనాడాలి

ప్రజాశక్తి- పొందూరు

ప్రతిపక్షాలపై అణిచివేత ధోరణిని వైసిపి ప్రభుత్వం విడనాడాలని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కరరావు అన్నారు. మండలంలోని రాపాక పంచాయతీ పరిధిలో వావిలపల్లి పేట, ఇల్లయ్య గారి పేట గ్రామాల్లో బుధవారం బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో పాటు వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న అరాచక విధానాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పైడి బాబురావు, పైడి రామారావు, పైడి వాసుదేవరావు, కొంచాడ కోటేశ్వరరావు, రమణ రామారావు పాల్గొన్నారు.

పలాస: రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌత శిరీష అన్నారు. మండలంలోని చినంచలలో బుధవారం బాబుతో నేను సైతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్ తాను అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం చేస్తామని హామీనిచ్చారని గుర్తు చేశారు. హామీ లేకపోగా 15 ఏళ్ల పాటు మద్యం అమ్మకాలపై అప్పులు తెచ్చారని అన్నారు. దీనిబట్టి ముఖ్యమంత్రి పరిపాలన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచుతున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, టిడిపి మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్‌కుమార్, కార్యదర్శి దువ్వాడ సంతోష్ కుమార్, తమ్మినేని గంగారాం, పైల చక్రధర్, ప్రభుదాస్ పాల్గొన్నారు.

పొందూరు : పోస్టర్లను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

సంతలక్ష్మీపురంలో సినిమా షూటింగ్

ప్రజాశక్తి- పోలాకి

మండలంలోని సంతలక్ష్మీపురంలో సినిమా షూటింగ్ నిర్వహించడంతో ఆ గ్రామంలో సందడి నెలకొంది. సినీ బృందం బుధవారం గ్రామానికి చేరుకుని సర్పంచ్ యారబాటి వెంకట రమణ, నీలవేణిలను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై అట్టాడ అప్పలనాయుడు సమర్పణలో నిర్మితమవుతున్న 'కన్యాకుమారి' సినిమా షూటింగ్ నిర్వహించారు. పూర్తి పల్లెటూరి వాతావరణంలో.. ప్రేమకథా నేపథ్యంలో.. వర్ధమాన నటీనటులు చరణ్, గీత్‌సాయిని నటీనటులుగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి ఇదివరలో పుష్పక విమానం చిత్రాన్ని తెరకెక్కించిన దామోదర్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామంలో ఎన్నడూ లేనిది సినిమా షూటింగ్ అవుతుందని తెలుసుకొని ప్రజలంతా బారులుతీరి ఆసక్తిగా తిలకించారు. కొన్ని సన్నివేశాలు చిత్రీకరించేందుకు ఈ గ్రామం అనుకూలంగా ఉందని, ఈ గ్రామంలో షూటింగ్ చేశామని చిత్ర బృందం తెలిపింది. గ్రామంలో ఈ సినిమా చిత్రీకరణకు సహకరించిన గ్రామస్తులకు, సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మాట్లాడుతున్న నాయకులు

ఎన్ఐఎ సోదాలను ఖండించాలి

పలాస : ఎన్ఐఎ సోదాలను ప్రజా సంఘాల నాయకులు ఖండిస్తున్నామని పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పత్రిదారేసు అన్నారు. మండలంలోని బొడ్డపాడులో ప్రజా సంఘాల నాయకులు బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు పాలకులుగా ఉండాలే తప్ప ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష నాయకులు ఇళ్లపై ఎన్ఐఎ సోదాలు చేయడం బాధాకరమన్నారు. ప్రజల హక్కులను కాల రాస్తున్నారన్నారు. హక్కుల నేతలపై ఉన్న అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అమలులో ఉన్న ఉపా చట్టాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఢిల్లీరావు, జోగారావు, దానయ్య, వైకుంఠరావు, లక్ష్మణ్, ప్రజా కళా మండలి రాష్ట్ర బాధ్యులు నీలకంఠం, గురయ్య, శ్రీకాంత్, పిడిఎఫ్ బాధ్యులు బాలరాజు, ఉత్తరాంధ్ర మహిళా సంఘం బాధ్యులు అరుణ, నాగమణి పాల్గొన్నారు.

గోకర్ణపురం పాఠశాల తనిఖీ

మెళియాపుట్టి : మెనూ సక్రమంగా అమలు చేయాలని ఎంపిడిఒ పి.చంద్రకుమారి అన్నారు. మండలంలోని గోకర్ణపురం పాఠశాలను బుధవారం సందర్శించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల రికార్డులను, పరిసరాలను పరిశీలించారు.

కొత్తూరు : రికార్డులను పరిశీలిస్తున్న ఎఒ శ్రీనివాసరావు

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు ఎరువుల డీలర్లను హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. శివ బాలాజీ రైతు డిపో, శ్రీ లక్ష్మీ నారాయణ మెన్యూర్ డిపో, శ్రీకృష్ణ ట్రేడింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, పురుగు మందులకు రసీదు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. ఎరువుల నిల్వలకు సంబంధించి స్టాకు బోర్డును బయట ఏర్పాటు చేయాలని, రైతులు షాపు యజమాని వద్ద కొనుగోలు చేసిన ఎరువులకు రసీదు బిల్లులు అడిగి తీసుకోవాలని అన్నారు.

కొత్తూరు : స్థానిక బత్తిలి రోడ్డులో ఉన్న జైకిషన్ రైతు డిపోను మండల ఎఒ ఎన్.శ్రీనివాసరావు బుధవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వరి పంటకు అగ్గి తెగులు నివారణకు వినియోగించే ట్రైసైక్లో జోల్ అనే సిలింద్రి నాసిని నమూనాను సేకరించారు. ఈ నమూనాను విశాఖపట్నంలోని ల్యాబ్‌కు పంపించారు. దీనిలో లోపాలు ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఎఒ హెచ్చరించారు. రైతులకు ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలన్నారు. నిర్వహణ లోపాలను సరిచేసుకోవాలని డిపో యజమాని చోడవరపు రమేషకు సూచించారు. ఈయనతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి మాధవరావు ఉన్నారు.

తెగుళ్ల నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

తెగుళ్లపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో ఆశించే పురుగులు, తెగుళ్ల వాటి నివారణ చర్యలపై రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. నేలవేణి అవగాహన కల్పించారు. బుధవారం పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు వరిలో ఆశించే పురుగు, తెగుళు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో కాలిబాటలు తీయడం వలన ఉపయోగాలు, తగిన రసాయన మందులు సకాలంలో ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా హైదరాబాద్‌లోని జాతీయ వరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తల బృందం మాట్లాడుతూ నేరుగా విత్తే వరిలో ప్రధాన సమస్యలు, వాటి నివారణపై రైతులతో ముఖాముఖి చర్చా గోష్టిలో పాల్గొన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం రాగోలు ప్రధాన శాస్త్రవేత్త పివి సత్యనారాయణ మాట్లాడుతూ వివిధ రకాల వరి సాగు పద్ధతులు, ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన, వ్యవసాయ పరిశోధనా శాస్త్రవేత్తలు డాక్టర్ సి.హెచ్. బాలకృష్ణ, డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్, డాక్టర్ సునీత, డాక్టర్ బి. మౌనిక, నిక్రా పథకం పరిశీలకులు జి. శిల్ప, రైతులు పాల్గొన్నారు.

రామారావును సన్మానించిన గ్రామస్తులు

బదిలీ ఉపాధ్యాయునికి సన్మానం

జలుమూరు: మండలంలోని సైరిగాం పాఠశాలలో పదేళ్ల పాటు సేవలు అందించిన ఉపాధ్యాయులు మెండ రామారావును గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. నాడు-నేడు పనులల్లో భాగంగా మండలంలోనే అత్యున్నతంగా పాటశాలను తీర్చిదిద్ది, సుందర వనంగా తయారు చేయించారు. ఎందరో విద్యార్థులను గురుకుల పాఠశాలలకు, సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, మోడల్ స్కూల్ వంటి ఉన్నత పాఠశాలల్లో సీట్లను సంపాదించి ప్రఖ్యాతలు సంపాదించి పెట్టారని సర్పంచ్ ప్రతినిధి ధర్మాన రమణమూర్తి కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

రణస్థలం : లావణ్యకు సన్మానం చేస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

ప్రజాశక్తి- రణస్థలం

స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంఇఒ-2 లావణ్య హాజరయ్యారు. ప్రిన్సిపల్ పి. శ్రీధర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో లావణ్య మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పురాణకాలంలోనే చెప్పారని, ఓ కుటుంబం అభివృద్ధికి, ఓ మండలం, జిల్లా, రాష్ట్ర అభివృద్ధికైనా స్త్రీ పాత్ర కూడా ఉంది కాబట్టి స్త్రీలకు కూడా సమాన హక్కులు ఇవ్వాలని, వాటి విలువలు నేటి బాలికలు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఎంఇఒకు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బూర్జ: మండల కేంద్రమైన బూర్జ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.తవిటినాయుడు ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బూర్జ పిహెచ్‌సి వైద్యాధికారి పావని బాలికల ప్రవర్తన, హక్కులు, సంరక్షణ వంటి అంశాలపై బాలికలకు సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరాలంటే క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఎఒ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి : సమాజంలో మహిళలు. యుక్త వయసు వచ్చిన వారు మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎల్.రామకృష్ణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుదవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వి.లూక్‌పాల్, అధ్యాపకులు లీలాపద్మజ, కవిత, దుర్గ పాల్గొన్నారు. అలాగే లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భారత్ భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు లోగోను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజ, సుభాషిణి, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, అనురాద, ఇందుమతి, నీలకంఠేశ్వరరావు, వైద్యులు భాగ్యశ్రీ, పాపతేజ, అనురాద, పావని పాల్గొన్నారు.

మెళియాపుట్టి : అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా చాపర ఎస్‌కెకె జూనియర్ కళాశాల విద్యార్థులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత లక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలను స్వేచ్ఛగా ఉండేలా తల్లిదండ్రులు అన్నదమ్ములు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.దయానంద్, డాక్టర్ పావని, ఇఒ లక్ష్మణరావు, హెచ్.వి.కృష్ణవేణి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

బూర్జ : కరపత్రాన్ని విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్, వైద్యాధికారి

పలువురికి ఆర్థికసాయం అందజేత

మందస : పరామర్శిస్తున్న శివాజీ, శిరీష

ప్రజాశక్తి- మందస

మందస మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు కిల్లంశెట్టి హరికృష్ణ, ఉమాగిరి గ్రామానికి చెందిన పొందర కృష్ణారావు, బాలిగాంకు చెందిన గున్న చిలకమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గౌతు శివాజీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష మృతుడు కుటుంబాలను బుధవారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు టిడిపి నాయకులు బావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య ఉన్నారు.

రూ.10 వేలు ఆర్థికసాయం

మందసకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు కొండపల్లి శ్రీనివాసరావు కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష తమ గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ ఆధ్వర్యాన రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలో చికిత్స చేయించేందుకు వైద్యులతో మాట్లాడారు.

కవిటి: అరుదైన వ్యాధితో బాధపడుతున్న మండలంలోని మాణిక్యపురానికి చెందిన అరవ్ బిసాయ్‌కు మాణిక్యపురం హైస్కూల్ సిబ్బంది రూ.6,450, ప్రాథమిక పాఠశాల సిబ్బంది రూ.1800లు, కుసుంపురం హైస్కూల్ సిబ్బంది రూ.3 వేలు బుధవారం అందించారు. అదే విధంగా ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తన ఇంటిని కోల్పోయిన నెలవంకకు చెందిన పీత భైరమ్మకు ఎస్‌జిఎఫ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రూ.8 వేలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్‌జిఎఫ్ సభ్యులు, అన్నవరం హెల్పింగ్ హేండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పట్టణంలో బెల్లుపడ కాలనీలో ఉంటున్న మెడిమి సుజాత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ ప్రదీప్‌కుమార్ రూ.ఆరు వేలు ఆర్థికసాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రదీప్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఈ ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో గువ్వాడ దిలీప్‌కుమార్, గవరయ్య, అయ్యప్ప, సంతోష్, జగన్, వాలంటరీ మీనా పాల్గొన్నారు.

కవిటి : ఆర్థికసాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని న్యూకాలనీలో రూ.1.59 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన రోడ్డు పనులకు రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం శంకుస్థాపన చేశారు. సుమారు 2.3 కిలోమీటర్లు పొడవున ఈ రోడ్డు పనులు జరగనున్నట్లు తెలిపారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో న్యూకాలనీ ప్రాంతాన్ని సందర్శించినపుడు రోడ్డు దుస్థితిని చూసి ఈ పనులు మంజూరు చేసినట్టు తెలిపారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన సముదాయాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. నగర పరిధిలోని రోడ్లు పూర్తి చేసేందుకు, పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, జిల్లా అగ్రిబోర్డ్ చైర్మన్ శిమ్మ నేతాజీ, అడ్వకేట్లు పాలిశెట్టి మురళి, వినయ్ భూషణ, కొంక్యాన సుభాష్, వైసిపి నాయకులు మండవిల్లి రవి, పొన్నాడ రిషి, చక్రవర్తి, లంక గాంధీ, పి నగేష్, బి.జనార్ధన్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

ఒబిసి ప్రక్రియ వేగవంతం చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రానికి చెందిన కళింగ కోమట్లు, శిష్టకరణ, సొండి, అరవ, తూర్పు కాపు కులాలను ఒబిసిలో చేర్చే ప్రక్రియ వేగ వంతం చేయా లని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రా మ్మోహన్ నాయుడు కోరారు. జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ చైర్మన్ గంగారాం అహిర్‌ను బుధవారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి చెందిన ఐదు కులాలను ఒబిసిలో చేర్చే అంశంపై చర్చించారు. ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయి, దాదాపు నెల రోజులు అవుతోందని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరితగతిన ప్రయోజనాలు చేకూరేలా మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. చైర్మన్ ఈ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేసినట్టు ఎంపీ తెలిపారు.

కమిషన్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణనిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం రెండోరోజు వృత్తి శిక్షణా కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్డ్ కుల ఉప ప్రణాళిక కింద పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ డి.సునీత గడ్డిని ముక్కలుగా చేయడం, నాన బెట్టడం, ఆరబెట్టడం, తదుపరి పుట్టగొడుగు సంచుల్లో స్పేన్‌తో నింపి ఏ విధంగా గదులను పరిశుభ్ర పర్చుకోవాలో, ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలో రైతులకు తెలియజేసారు. స్వయంగా ఎలా తయారు చేయాలో చూపిస్తూ మహిళా రైతులచే తయారు చేయించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శాస్తవేత్తలు, రిసోర్స్‌పర్సన్ రాజేష్, మహిళా రైతులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న విశ్వక్షేన్

జనసేన నాయకుడు పరామర్శ

ప్రజాశక్తి- లావేరు

ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ విశ్వక్షేన్ లావేరు పంచాయతీలో బుధవారం పర్యటించి పలువురుని పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం చేసారు. లావేరు గ్రామానికి చెందిన గ్రామ వాలంటీరు అప్పలస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగిపోవడంతో పరామర్శించారు. జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలుపుతూ వైద్య ఖర్చులు నిమిత్తం రూ. ఐదువేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే లావేరు పంచాయతీ జిజి వలస గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు మీసాల చిన్న ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. చిన్న కుటుంబ సభ్యులును పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా చిన్నతల్లీ, మీసాల రాజులమ్మకి రూ. పదివేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏ అవసరం వచ్చిన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బర్నల దుర్గారావు, నాయకులు గురిజా శ్రీనివాసురావు, కోలా రాజేష్, దాసరి బలరాం, దొర, రాజా రమేష్, కొమ్మారి శ్రీను, కాకర్ల బాబాజీ ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న రైతులు

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- నందిగాం

నందిగాం మండలంలోని ఆనందపురం పంచాయతీలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ప్రభుత్వం స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తిని బుధవారం వినతిపత్రం అందజేశారు. వంశధార నీరు కాలువ శివారు ప్రాంతాలకు రాకపోవడంతో వరి చేను పొట్ట దశలో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిపి వంశధార అధికారులతో రైతు సమక్షంలో మాట్లాడారు. కాలువ ద్వారా నీరు అనందపురం, పెద్దబానాపురం, కవిటి అగ్రహారం, మర్లపాడు వరకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండల ఎఒ శ్రీకాంత్ వర్మను ఆనందపురం పంచాయతీని సందర్శించి ప్రస్తుతం వరి చేను ఎండిపోతున్న దృష్ట్యా దానిపై పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్ పాల్గొన్నారు.

200 రోజులు పని కల్పించాలి

పర్లాకిమిడి : ప్రతి వ్యవసాయ కార్మికునికీ ఏడాదికి 200 రోజులు ఉపాధి పని కల్పించాలని ఒడిశా ఖేత్ మజ్ దూర్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొండపాణి రైతో, అఖిల భారత కిసాన్మ సభ జిల్లా కార్యదర్శి ముచ్చి బంగారయ్య, శ్రీను బెహర, లోకేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస కూలి రూ.6 వేలు ఇవ్వాలన్నారు.

నేడు సామూహిక గృహ ప్రవేశాలు

ప్రజాశక్తి - పార్వతీపురం

పార్వతీపురం, అక్టోబర్ 11 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నాలు పేదలందరికీ ఇల్లు సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం గురు వారం లాంఛనంగా ప్రారంభం కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కాకినాడ జిల్లా సామర్లకోటలో ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా పార్వతీపురం మండలం కృష్ణపల్లిలో ప్రారంభించనున్నట్టు కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. జిల్లాలో 27,142 గృహాలు మంజూరు కాగా, వీటిలో 12046 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయన్నారు. జిల్లాలో రూ.269 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో ఇళ్ల నిర్మాణం జరుగుతుండగా నేడు జిల్లా స్థాయిలో కృష్ణపల్లిలో కార్యక్రమం ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.